


సత్యనారాయణ పురం రైలుగేటు దగ్గర సైరెం ది రామ్మోహన్ బస్ సర్వీసు వారి మూడవ నెంబరు బస్సు.

"అదిగో వస్తోంది" అన్నాయి దానికోసం కాచుక్కూర్చున్న శాస్త్రులు-శాస్త్రుల తాలూకు ఆడ గొంతుకలు, మగ గొంతుకలు.

పొగ రెక్కిన అంబోతు తలవంచి, కొమ్ములు గురెట్టి పరిగెట్టుకొచ్చినట్టు దడదడ మంటూ దుడుగ్గా దూకుడుగా వచ్చేసింది మూడో నెంబరు బస్సు. సందుమొగదాకా శరీరాన్ని చేరవేసిన షావుకారు ఇక లాభం లేదని దున్నపోతు తరుము కొచ్చినట్టు పరిగెట్టుకొచ్చి బస్సు మీద పడి ఆగాడు. బస్సు సందులోంచి మళ్లీ గేటు ముఖంగా తిరుగుతోంది. ఆలస్యం చేస్తే లాభం లేదు- సీటు దొరకదు. నలభై ఆరంగుళాల ఛాతీ కింద యాభై ఆరంగుళాలకు పెరిగిన పదుంను (పదుమా లేక బొజ్జా?) అరగంటపాటు బస్సులో మొయ్యలేవు పాపం కాళ్ళు! కూర్చోడం విధి. ధర్మం. అందు గ్గాను ప్రాణాలకు తెగించక తప్పదు. బస్సు తిరుగు తున్నా లెక్కచెయ్యకుండా కడ్డీ పట్టుకువేళ్ళాడాలని ప్రయత్నం.

గేటు దగ్గర సీట్లో కూర్చున్నతను క్లీనరో, అతని అన్నో, అన్న బావమరిదో అయ్యుంటాడు, "బస్సు తిరగనియ్యండి- వదలండి" అంటూ వేళ్లమీద గిల్లేస్తున్నాడు. వీరోచితంగా, మహాభారత యుద్ధాన కురుక్షేత్రంలో పలువురేకమైనా వీరత్వం వదలని కర్ణుడిలా కడ్డీ వదలక వేళ్లాడారు షావుకారు గారు. వారి తెల్లని లాల్చీ పరిగి పల్లవైంది. నుదుట నామాలు చెరిగాయి. కాని పట్టుదల వదలని విక్రమార్కునిలా వారి చేతి పట్టు సడలలేదు.

"గిల్లకయ్యా అని చెపుదామంటే ఆయాసం తో నోరు పెగలలేదు. షావుకార్ని ఎక్కకుండా మా డాలన్న తాపత్రయంతో బింబిలా లోపలికి దూకే సిన వేరు జనాన్ని గమనించలేదు క్లీనరో, అతని అన్నో, అన్న బావమరిదో అయిన వాడు.

కిళ్లీ షాపు ముందు బస్ ఆగేసరికి మగాళ్ల సీట్లు నిండిపోయాయి. కాసేపు ఆయాసం తీర్చుకుని లోపలికి ఎక్కారు షావుకారుగారు.

"జరగండి బాబూ, కాస్త కూర్చోనియ్యండి" అంటూ రొప్పారు వారు.

"హోటేదండీ" అని విసుక్కున్నారు ఆసీనులైన వారు. అంటూ కాస్త ఇటూ అటూ జరిగారు. షావుకారు గారు కూర్చుని మరికొంచెం జరిపారు.

"అమ్మయ్య! ఎదవ బస్సు" అన్నారు వారు.

"దిక్కుమాలిన బస్సు" అన్నారు మరోరు.

"డొక్కు బస్సు. బుడుబుడుక్కు బస్సు" అని విసిరారు వేరొకరు.

"ఉస్సు, కాస్త జరగండి" అన్నారు కొత్తగా ఒకరొచ్చి.

"హోటేదండీ" అన్నారు షావుకారు గారు.

"నిండుందుకు స్వామీ!" అన్నారు మరొకా యన.

"కాస్త జరుగుదురూ, మార్కెట్ దాకా పోవా లి" మొహమాటపెట్టారు వారు.

"మేం పోయేది మాత్రం గేటు దగ్గరికటండీ" అంటూ కాస్త జరిగారాయన. మిగిలిన పని వారు కూర్చుని పూర్తిచేశారు.

మొదట కూర్చున్నది పదిమంది. నెమ్మదిగా పదిహేను మందయ్యారు. ఇరవై అయ్యే వరకూ సాగింది ఈ క్రమం. ఆపైన ఇరవై ఒకటవ వారు అలాగే మొహమాటపెడ్డామని చూశారు. కుదర లేదు. తొడలు కలిపి కుట్టేసినట్లు కూర్చున్నారు పాపం! కొత్తగా ఎక్కిన వారు డ్రైవరు కాబిన్ దాకా ఉన్న స్త్రీల బెర్తుమీద కూలబడ్డారు. వారిని చూసి

# కథేమైంది?

సీయస్సీ. మురళి




మరో పలుగురు ధైర్యం చేశారు. కాబిన్ నుండి నిలువు మొగకు కూర్చున్న వీరులలో ఓ గెడ్డం ధారి, ఒక మీసం ధారి, ఒక పొడుగు ముక్కాయ న, ఒక గుంట కళ్లాయన, ఓ నాజూకు కుర్రాడు ఉన్నారు. ఇక అటునుంచి ఇటు ముగ్గురే ముగ్గురు స్త్రీలు ఎక్కారు. ఓ గంగాభవానీ సమాని మగవాళ్ల నుండి ఓ గజం దూరం వదిలి కూలబడింది. ఆవిడ పక్కన ఓ పంకజాక్షి! పక్కాని విగ్రహం. వామనపాయ. ఆ మాత్రం పొడుగు. ఈ మాత్రం ఒడ్డు. మృదువైన మొహం. మేఘంలేని ఆకాశంలో మెరిసే చురుకైన రెండు చక్రాల్లాంటి నయనాలు. ఆ మొహంలో అవే ప్రత్యేకత. పాయంత్రపు ఎండ కడి మెరిసే సీట్లో చేపలు మిలమిల లాడుతూ ఉందుతుంటే తోచే అందం ఆ మీనాక్షి వదనంలో దోబూచులాడుతోంది. తెల్లని మల్లెపూవులాంటి చీర సింగారించి, నల్లని టెర్రీకాట్ జాకెట్టు అలంకరించిందావిడ. తలంటు పోసుకున్నట్టుంది. జుట్టు నాజగ్గా, వదులుగా దువ్వి జడవేసింది. సముద్రంమీద అలలాడినట్లు ముంగురులు నాట్యపు ముద్రలేస్తున్నాయి నుదురుమీద. చూడాల్సిన అందం. అందానికి జడకుట్టి పూలెట్టినట్టున్న అందం.

పంకజాక్షిగారి ప్రక్కన మరో అతివ కూర్చుని ఉంది. గేటువానుకుని ఉండే సీటున ఓ రెండు పుంజీల మంది ఇమిడారు. నడవాలో మరో ఇరవై మంది పైగా నిలబడి వేలాడుతున్నారు. గోడలు పట్టుకుని, చూరుతీగ పట్టుకుని. ముప్ఫయిమంది ఎక్కాల్సిన దాంట్లో తేలిగ్గా అరవైమందున్నారు.

"రైట్" అంటూ అరిచాడు గేటు పక్కనున్న ఆసామీ.

అటోతు ఓ తుమ్ము తుమ్మి, ఓ మారు ఆవలించి కాళ్లు సవరించింది. ఇంతలో 'ఆగువాయ నా' అంటూ ఓ ముసిలాయన, ఆ ముసలాయనతో ఓ పడుచు పిల్లా ఎక్కారు. మామ్మగారు కాస్త జరిగింది. ఆవిడకీ, పంకజాక్షిగారి మధ్యన చేరింది ఈ కేశవర్ధని. ఈ అమ్మాయికి రెండు బారల జడ. అమ్మాయి ఒక బార కూడా లేదు. (అతిశయోక్తి క్షమార్హం!).

అమ్మాయికి మాట తొందర ఎక్కువ. తల ఎక్కువగా తిప్పుతూ మాట్లాడుతోంది. ఇది క్రమంగా అర్థమైంది.

అంటోతు మళ్లీ ప్రారంభించింది పరుగు. గేటుదాకా పరుగెత్తి వచ్చి ఆగాక, అక్కడ మరో పుంజీ మంది సవారీ మీద ఎక్కారు.

మామ్మగారు మరికొంచెం జరిగింది. కొత్తగా ఎక్కిన ఒక కోమలి సర్దుకుంది.

అటు కుర్రాడు లేచాడు. ముసిలాయన చివర కొచ్చారు మరో అతివకు చోటు కావలసి వచ్చింది.

ప్రక్కన కుర్రాడున్నంత వరకూ బామ్మగారు జరిగింది. కాని ఇప్పుడు తాతగారొకరు ప్రక్క కొచ్చి మిగిలారు.

"నేను జరగను" అంది బామ్మగారు.

"నేను లేవను" అన్నారు తాతగారు కొంటెగా!

బామ్మగారు తాతగారికి సమీపంగా జరగలేదు. కొత్తగా వచ్చిన కుసుమాంగి ఆ మధ్యలో కూర్చుంది తాతగారే కదాని మధ్యలో అరంగుళాల రక్షణ స్థలం వదిలి.

చేపకనుల చంచలాక్షి గారు కొత్తగా వచ్చిన 'జ్యోతి' తీసి చదువుదామని ప్రయత్నిస్తోంది.

పంకజాక్షిగారు చదువుతున్న కథ ఏమిటని నన్నడగండి! ఆ 'జ్యోతి' ఈ నెలదే! అందులో నా కథా ఉంది మరి! అదే ఆవిడ చదువుతోంది.

ఆవిడ ముఖ కవళికలు చదువుతున్నాను నేను. నేనే కాదు చాలామంది చదువుతున్నారు. కొందరు కిళ్ళీద్దాల్లోంచి, మరికొందరు మధ్యలో నిలబడ్డ జనం వదిలిన సందుల్లోంచి.

ఆవిడ మాత్రం కథలో మునగాలని కోర్తున్నట్లుంది.

కథెంత వరకు వచ్చింది?

• • •

"రాజా! ఇంత తొందర్లోనే మీరిలా మారిపోతారనుకోలేదు"

"నేనేం మారలేదు నళినీ! నువ్వంటే నాలో ప్రేమ నిశ్చలంగానే ఉంది. కానీ కంటి ముందు కనపడే నిజాన్ని కాదని ఎలా అనమంటావ్? మన వివాహం కోసం నే చేసిన త్యాగం అంతా ఇలా ఉప్పుటేర్లో పోసిన గంగాజలంలా అయిపోతుందని నేనేనాడూ ఊహించలేకపోయాను. నీ మీద ప్రేమ ఆ సంగతి మర్చిపోమంటోంది. మనిషిగా నా భార్యలో నేను కోరే పవిత్రత నీలో కరువైందని అనిపిస్తుంటే ఎలా మర్చిపోను?" అన్నాడు రాజు.

"ఏమిటి రాజా! ఏమిటా అపవిత్రత? కొత్తగా నీకు ఏం తెలిసింది! నేను వివాహితనన్న సంగతి నీకు ముందే తెలుసుగదా! అంతకంటే దాచుకొనేందుకు నాకు ఈ జీవితంలో రహస్యాలేం లేవే?"

• • •

ఉత్కంఠ కుళాయిలోంచొచ్చే నీళ్లలా తన్నుకొస్తోంది పంకజాక్షికి. మొహంలో, ముక్కులో స్పష్టంగా తెలుస్తోంది ఆ వ్యవహారం.

ఇంతలో ప్రక్కన కూర్చున్న కేశవర్ధని మెడ సారించి పుస్తకంలోకి తొంగిచూస్తోంది కంగారుగా.

పంకజాక్షి గారికి కేశవర్ధని తల అడ్డం వచ్చింది. పుస్తకం మూసింది ఆవిడ. కేశవర్ధనిగారికేసి చూసింది.

"ఈ కథ ఏమౌతుందంటారు?" అంది

రెండు ఒకటేని. ఒకటే ఏడులా చూసింది రెండు కేసి.

రెండు బెణక లేదు, తొణకలేదు. తొమ్మిదె ధైర్యంగా పుస్తకం అందుకోబోయింది.

ఒకటే వాలుగా వారించింది.

"తెలీటం లేదండి. కథ చాలా బిగువుగా ఉంది."

బామ్మగారు ఆశ్చర్యంగా చూసింది.

"అవునమ్మా! ఆ జాకెట్టు మరీ బిగువుగా ఉంది కదూ!" అంది కోమలాంగి కేసి చూపిస్తూ.

"జాకెట్టు బిగువుగానే ఉండాలి లెండి బామ్మగారూ!" అంది కేశవర్ధని.

"మేం మాట్లాడేది జాకెట్టు బిగుతుగురించి కాదండి. కథ మంచి బిగువుగా ఉందన్నాను" అంది పంకజాక్షిగారు. అని భుజంమీదికి కొంగు తిప్పుకొని కప్పుకుంది.

"కథ బిగువుగా ఉందంటారా? ఏం కథమ్మా అది?" అంది బామ్మగారు నవ్వుతూ.

"ఏదో లెండి" అంది పంకజాక్షి విసుగ్గా.

"ఈ కాలపు చదువుకున్న ఆడపిల్లలకు విసుగెక్కువైపోయింది" అని మొహం తిప్పుకుంది బామ్మగారు.

తాతగారు సానుభూతిగా నవ్వుతూ ఆవిడ కేసి చూశారు.

"వయసెక్కువైనా తుంటరితనం చావదు" అని విసుక్కుని, తల అటు తిప్పుకుంది బామ్మగారు.

కోపంగా చూసింది కేశవర్ధని.

"ఛూ!" అని తల ఎదురుగా తిప్పుకుంది

వినబడుతున్నాయి. అందరికీ అన్ని మాటలూ, అంతా వినబడటం లేదు. కొందరికి కొన్ని కొన్ని కొంతే వినబడుతున్నాయ్"

పంకజాక్షి గారు విసుగ్గా పుస్తకం మూసేసింది.

కేశవర్ధని చురుగ్గా పుస్తకం అందుకుంది. పుస్తకం తెరిచి పట్టుకుని గంపలకేసి, పంచకేసి, పంట్లాములకేసి చూస్తోంది సోద్యంగా.

పంచ లేవలేదు. గంపలు కూర్చోలేదు.

గంపలు పంచల్ని చెరిగేస్తున్నాయి.

పంచలు, పాంట్లు చీరల్ని, కొప్పుల్ని దంచి జల్లిస్తున్నాయ్.

నవ్వే వాళ్లు నవ్వుతున్నారు. పిడికిళ్లు బిగించే వాళ్లు బిగిస్తున్నారు. ముక్కుపుటాలు ఎగరేసే వాళ్లు ఎగరేస్తున్నారు.

పంకజాక్షి గారు చిరాగ్గానే ఉంచింది మొహం.

కేశవర్ధని తెరిచే ఉంచింది పుస్తకం.

"కథేమైందో-" పంకజాక్షిగారు ఆందోళన పడింది.

కణతలు గట్టిగా గిల్లుకున్నాను నేను. జ్ఞాపకం సుఖంగా నిద్రపోయింది.

"ఆడోళ్లు ఆడోళ్లంటూ తెగవాగుతున్నారు. ఆడోళ్లు లేకుండా ఈళ్లెక్కడ్నుంచి ఊడి పడ్డారో" అందో గంప.

"ఏంటమ్మా ఈళ్ల మగతనం. ఆడోళ్లని ఏడిపించడమేనా? ఈళ్లేనా పౌరుషం ఉన్న మగాళ్లు. ఆడోళ్లమీద పడి ఏడవటం ఎందుకో! దేశం ఏలలేక ఆడదానికి కట్టబెట్టినోరు- ఎందుకో ఈ గీర్వాణం!" అంది మరోగంప.

"మాకూ ఉన్నారు ఆడంగులు. మీ అన్న నమకుని కూర్చోకూడదా?"

"ఏంటయ్యా! మీకూ ఉన్నారా ఆడంగులు. ప్రపంచంలో మీకే ఉన్నారా ఆడంగులు. ఉంటే ఆళ్లని అందరి పక్కలా కూకోబెట్టి తిప్పు. అన్న నంటావేటి మాటమాటకి. నువ్వు మా అన్నేటి?"

"ఆడంగులున్నారంట పెద్ద మగోడు"

"ఆడంగులున్నారట ఆడంగులు"

"సిగ్గులేదు సెప్పుకునేందుకు"

"ఏటో ఈ మగోళ్ల గొప్ప. మావోళ్లు సదువుకోటంలేదా! ఉద్యోగాలు చేస్తున్నారు. ఊళ్లేలుతున్నారు...అసలు ఆడోళ్లు లేకుండా ఈ మగోళ్లు ఎక్కడ్నుంచి వచ్చారంట?" అంది గంప మళ్లీ.

"చేశార్లే ఉద్యోగాలు. ఏలార్లే దేశాలు. ఎహె! ఊరుకోవమ్మా"

"మాటాడలాకయ్యా నువ్వు..."

గాంధీనగర్ దగ్గర ఎక్కిన గంపలు కన్ను ఆస్పత్రి దగ్గర దిగేవరకూ ఆడా మగా యుద్ధం హోరాహోరీ సాగింది. కన్ను ఆస్పత్రి దగ్గర గంపలు రెండూ, పంచా దిగిపోయాయి. కొన్ని నవ్వులూ, కొన్ని రోషాలూ మిగిలాయి బస్సులో.

"మీ అన్ననుకొని..." అంటూ ఏదో అంటున్నాడు పంచసదుస్తూ.

"హే ఎహె" అంటున్నాయ్ గంపలు.

వినబడుతూన్న మాటల్ని దూరం చేస్తూ బస్సు కదిలిపోయింది.

పంకజాక్షిగారూ- చిరాకూ- అలాగే ఉన్నాయ్.

కేశవర్ధని మొహం తెరిచి ఉన్న స్థితిలో ఉంది.

"రైతు, హోల్డ్"- రెండు టికెట్లు దిగాయ్. మూడెక్కింను అంటున్నారు చక్రవర్తి, వ్యవహర్త క్లీనరు బావమరిదో మొ. వారు.

మార్కెట్ వచ్చింది.

గబగబా దిగిపోయింది పంకజాక్షిగారు. బస్సులోంచి వెలుగు నడిచివెళ్లిపోయింది.

చాలామంది దిగారు బస్సులోంచి.

కేశవర్ధని కూడా దిగిపోయింది.

"రైట్"

రథం కదిలింది చిట్టినగర్ వైపు.

పంకజాక్షిగారు జన సముద్రంలో, అనంతంలో కలిసిపోయినట్టున్నారు. దృష్టికానలేదు.

ఉస్సూరంటూ కూలబడ్డాను నేను.

ఆ కథలో ఏమైందో జ్ఞాపకం వచ్చింది.

• • •

చివర్లో రాజా, నళినీ ఒకర్నొకరు పట్టుకుని పెరగబడి నవ్వుతారు.

"ఎంత భయపెట్టావ్ రాజా" అంటూ నళిని రాజు విశాలమైన ఛాతీమీద తలవాలుస్తుంది.

• • •

ఎదుటి సీటుమీద ఏదో కనబడింది.

"జ్యోతి"- నా కథ పడ్డ "జ్యోతి"

అయ్యో! పంకజాక్షి- "జ్యోతి"

"కథేమైందో" అంది కేశవర్ధని.

పుస్తకం తెరిచింది పంకజాక్షి.

"ఊహ చెదిరిపోయింది నాకు.

• • •

నాలుగు నెలల వరకు అదే బస్సులో, అదే టైములో, అదే 'జ్యోతి' పట్టుకుని తిరిగాను. కాని ఫలితం శూన్యం. మరోసారి పంకజాక్షి (గారు) కనిపించలేదు.

"కథేమైందో తెలిసిందా పంకజాక్షిగారూ! రాజా, నళినీ విడిపోయారనుకుంటున్నారా? లేదు పంకజాక్షీ! లేదు. అటువంటి ఆలోచన వద్దు. రాజు నాటకం ఆడాడు సీరియస్‌గా. అంతే పంకజాక్షీ!"

"ఎంత కష్టపడ్డావు పంకజాక్షీ చదవాలని" అని మూలగడం,

"ఏమైందో పంకజాక్షి" అని అనుకోడం మాత్రం మిగిలింది నాకు.

చివరలో నోటు:

పంకజాక్షి గారికీ!

మీ 'జ్యోతి' నా దగ్గరే క్షేమంగా ఉంది. కాలనకవతల ప్రక్కన ఓ చిన్న ఇంట్లో ఉంటున్నా. కావాలంటే వచ్చి పట్టుకెళ్లండి. ఒకవేళ మీరు వివాహితలైతే ఈ 'జ్యోతి' సంగతి మర్చిపోయి నా దగ్గరే ఉండనీండి.

ఇట్లు
లోటస్



దేవతలు లోకాన్ని సుభిక్షంగా వుంచేందుకు మన మదిలోని కోర్కెలు తీర్చేందుకు అవతరించినట్టు ప్రతి పవిత్ర మత గ్రంథాలు చెప్పతున్నాయి.

కాగా మళ్ళీ ఎవరి శాఖలు వారు నిర్వహిస్తున్నట్టు పురాణాలు ఘోషిస్తున్నాయి. లక్ష్మీదేవి సంపదలివ్వడానికి, సరస్వతి చదువులు ప్రసాదించడానికీ సర్వమంగళ మంగళకరమైన ఐదోతనం సంరక్షించడానికని వెలిశారు. అది వేరే విషయం.

కానీ, రాయచూరు జిల్లా సింధనూరు తాలూకాలో ఆశేవుశేన్ అను బాబా దర్గా వుంది. ఈ దైవం ఈ ప్రాంతంలో కేవలం పిల్లలు లేనివారికి పిల్లలు ప్రసాదించే వాడిగా ప్రసిద్ధికెక్కాడు. ఈ మహ్మదీయదేవుడు అవిమారు అను గ్రామంలో వున్నందున ఇక్కడి కన్నడిగులు ఈతనని అవిమారు ఆశేవుశేన్ అని పిలుస్తారు. ఎంతో కాలంగా సంతత్వ బాధలు అనుభవించిన దంపతులకు సైతం ఈ దేవుడిని కొలువగానే పిల్లలు పుడుతున్నారని ఇక్కడి భక్తుల కథనం.

# పిల్లలనిచ్చే చల్లని దేవుడు

అయితే ఆ దేవుడు వారికి సంతానాన్ని ప్రసాదిస్తే ప్రతిగా భక్తులు వరప్రసాదమైన ఆ పిల్లలు ఐదేళ్ళో- పదేళ్ళో వచ్చే వరకు ప్రతి ఏట ఉర్సు సందర్భంగా ఆ పిల్లల తూకం చక్కెరను ముడుపుగా దేవుడికిస్తారు. అంటే తక్కెడలో ఆ బాలుడనో- బాలికనో కూర్చోబెట్టి అందుకు సరిపడ చక్కెర ఇస్తారు. అలా పోగైన చక్కెరను దేవస్థానంవారు తీసి జొన్నరొట్టెలను గారెలుగా చేయించి భక్తులకు ప్రసాదంగా పంచుతారు. పంచగా మిగిలిన చక్కెరను వేలం వేస్తే దేవస్థాన కమిటీకి ఎంతో డబ్బు వస్తుందట. జాతర సందర్భంగా వేలాది భక్తులు తమ వింత మొక్కుబడులు చెల్లించడంతో టన్నుల కొద్ది చక్కెర వస్తున్నందువల్లే వేలం వేయడం జరుగుతుందని చెబుతారు.

పిల్లలు లేని వారికి వరప్రసాదమైన ఈ దేవుడిని రాయచూరు, బళ్ళారి, దార్వాడ జిల్లాల భక్తులు ఎక్కువగా కొలుస్తారు. పిల్లలు లేని వారేగాక అంతా ఆడుసంతానమే కలిగిన వారు కూడా ఈతడిని వేడి పుత్రప్రాప్తి పొందినవారు కోకొల్లలట.

అందుకే ఈ ప్రాంతంలో ఈ దేవుడిని అంతా పిల్లల దేవుడు అంటారు. అంతేకాదు ఈ మహ్మదీయ దేవుడిని అన్ని మతాలవారు ఆరాధించడం విశేషంగా చెప్పుకుంటారు.

సంతానార్థమై వచ్చే భక్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతునే వుందట. కాని తరగడం లేదట. వేలు ఖర్చు పెట్టి ఆసుపత్రులు తిరిగి వేసారిన వారికి పుట్టే పిల్లలతో చక్కెర తులాభారం చేస్తామని భక్తితో మదిలో అనుకోగానే పిల్లలు పుడుతున్నారని ఇక్కడి వారు అంటున్నారు. కొందరికి ఆచరణీయమైనవి మరికొందరికి ఆశ్చర్య జనితాలౌతాయి కదూ—

—సంగంబండ జగన్నాథరెడ్డి